
పేదలకు భూ పంపిణీ..
భూములపై సర్వ హక్కుల కల్పన..
కొత్తగా భూముల అసైన్‌మెంట్ భూమి లేని దళిత,బడుగు, బలహీన వర్గాలకు, పేదలకు.. ఇప్పటికే అసైన్డ్, గ్రామ సర్వీస్ ఇనామ్, ఎస్సీ కార్పొరేషన్ (LPS) భూములు పొందిన వారికి వాటిపై సర్వ హక్కులు కల్పించే భూ యాజమాన్య హక్కు పత్రాల పంపిణీ.. నేడు ఏలూరు జిల్లా నూజివీడులో లాంఛనంగా అందించనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ.వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి.. దళితుల ఆత్మ గౌరవం నిలబెడుతూ శ్మశాన వాటికలకు భూమి కేటాయింపు..



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM




పేదలకు భూ పంపిణీ..
భూములపై సర్వ హక్కుల కల్పన..
20 ఏళ్లు పైబడ్డ అసైన్డ్ (DKT) భూములను, గ్రామ సర్వీసు ఇనామ్ భూములను, ఎస్సీ కార్పొరేషన్ (LPS) పంపిణీ చేసిన భూములను సెక్షన్ 22-A నుండి తొలగించి ఈ భూములను సర్వ హక్కులతో క్రయ విక్రయాలకు, రుణాలు పొందడానికి, తనఖా పెట్టుకోవడానికి, బహుమతిగా ఇవ్వడానికి, వారసత్వపు ఆస్తిగా అందించడానికి, వాళ్లకు ఆస్తిగా ఇస్తూ వెసులుబాటు కల్పించిన జగనన్న ప్రభుత్వం..



నెల్లూరు : fb.com/vaartha

PUBLISHED FROM NELLORE VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, , NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

17-11-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 287, పేజీలు : 10+4 వెల : 6.50


రెవెన్యూ వ్యవస్థలో చారిత్రాత్మక మార్పులకు శ్రీకారం చుట్టి..
భూమి లేని పేదలకు భూమిని అందిస్తూ.. భూములపై సర్వ హక్కులు కల్పిస్తూ..
పేద రైతుల చిరకాల భూ సమస్యలకు చరమ గీతం పాడుతూ..



శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

## రాష్ట్రవ్యాప్తంగా 20,24,709 మంది పేదలకు లబ్ధి చేకూరుస్తూ.. 35,44,866 ఎకరాల్లో

# పేదలకు భూ పంపిణీ.. భూములపై సర్వ హక్కుల కల్పన..

కొత్తగా భూముల అసైన్‌మెంట్ - భూమి లేని దళిత, బడుగు, బలహీన వర్గాలకు, పేదలకు.. ఇప్పటికే అసైన్డ్, గ్రామ సర్వీస్ ఇనామ్, ఎస్సీ కార్పొరేషన్ (LPS) భూములు పొందిన వారికి వాటిపై సర్వ హక్కులు కల్పించే భూ యాజమాన్య హక్కు పత్రాల పంపిణీ.. నేడు ఏలూరు జిల్లా నూజివీడులో లాంఛనంగా అందించనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ.వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..
దళితుల ఆత్మ గౌరవం నిలబెడుతూ దళిత శ్మశాన వాటికలకు భూమి కేటాయింపు..

1. కొత్తగా 42,307 మంది పేదలకు 46,463 ఎకరాల అసైన్డ్ భూముల పంపిణీ..

2. గతంలో ఎన్నడూ లేని విధంగా 9,064 ఎకరాల లంక భూముల్లో 17,768 మందికి అసైన్/లీజు పట్టాలు..

3. అసైన్‌మెంట్ చేసి 20 సం॥ పూర్తయిన 15,21,160 మంది రైతులకు 27,41,698 ఎకరాల అసైన్డ్ భూములపై సంపూర్ణ భూ హక్కులు..

4. గత ప్రభుత్వ నిర్వాకం కారణంగా 22-A నిషేధిత జాబితాలో చేర్చిన 1,61,584 మంది రైతులకు చెందిన 1,58,113 ఎకరాల గ్రామ సర్వీస్ ఇనామ్ భూములపై సంపూర్ణ హక్కులు కల్పిస్తూ 22-A నుండి తొలగింపు..

5. 1,563 గ్రామ సచివాలయాల పరిధిలో దళితుల శ్మశాన వాటికలకు 951 ఎకరాల భూమి కేటాయింపు..

6. ల్యాండ్ పర్చేజ్ స్కీం (LPS) క్రింద ఎస్సీ కార్పొరేషన్ పంపిణీ చేసిన 22,837 ఎకరాల భూములపై 22,346 మందికి సర్వ హక్కులు.. వాళ్ల రుణాలు మాఫీ చేస్తూ ..

7. దేశంలోనే మొదటి సారిగా అనేక రకాల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించాలనే ఉద్దేశ్యంతో "వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూరక్ష" క్రింద వందేళ్ల తర్వాత చేపట్టిన భూముల రీ సర్వే ద్వారా 17,460 రెవెన్యూ గ్రామాలకు గాను ఇప్పటి వరకు రెండు విడతల్లో 4 వేల గ్రామాల్లోని 42.6 లక్షల ఎకరాల్లో రీసర్వే పూర్తి.. 17.53 లక్షల మంది రైతులకు భూ హక్కు పత్రాల పంపిణీ.. 4.8 లక్షల మ్యూటేషన్లు.. 10.21 లక్షల కొత్త ల్యాండ్ సబ్ డివిజన్ల ఏర్పాటు.. 45 వేల సరిహద్దు వివాదాల పరిష్కారం.. రీసర్వే పూర్తయిన 4 వేల గ్రామాల్లో ఆ గ్రామ సచివాలయంలోనే రిజిస్ట్రేషన్లు చేసుకునే అవకాశం.. ఈరోజు 2వ విడత 2 వేల గ్రామాలకు సంబంధించి రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ప్రారంభం..



8. 20 ఏళ్లు పైబడ్డ (2003 కంటే ముందు) అసైన్డ్ (DKT) భూములను, గ్రామ సర్వీసు ఇనామ్ భూములను, LPS క్రింద ఎస్సీ కార్పొరేషన్ పంపిణీ చేసిన భూములను అన్నింటిని సెక్షన్ 22-A నుండి తొలగించి ఈ భూములను సర్వ హక్కులతో క్రయ విక్రయాలకు, రుణాలు పొందడానికి, తనఖా పెట్టుకోవడానికి, బహుమతిగా ఇవ్వడానికి, వారసత్వపు ఆస్తిగా అందించడానికి, వాళ్లకు ఆస్తిగా ఇస్తూ వెసులుబాటు కల్పించిన జగనన్న ప్రభుత్వం..

## జగనన్న ప్రభుత్వం ఇప్పటికే పూర్తి చేసిన భూ పంపిణీ, భూ హక్కు కల్పన కార్యక్రమాలు..

9. రాష్ట్రవ్యాప్తంగా 71,800 ఎకరాల భూమి సేకరించి 17,005 వైఎస్సార్ జగనన్న కాలనీల్లో పేద అక్కచెల్లెమ్మలకు వారి పేర్ల మీదే 30.65 లక్షల ఇళ్ల పట్టాలు ఉచితంగా పంపిణీ.. 22 లక్షల ఇళ్ల నిర్మాణం..

10. 1,30,368 మంది గిరిజనులకు లబ్ధి చేకూరుస్తూ 2,87,710 ఎకరాల్లో అటవీ (RoFR) పట్టాలు.. 26,287 మంది గిరిజనులకు లబ్ధి చేకూరుస్తూ 39,272 ఎకరాలకు DKT పట్టాలు జారీ..

11. 2,06,315 ఎకరాల చుక్కల భూముల చిక్కులకు శాశ్వత పరిష్కారం ద్వారా 1,07,134 మంది రైతన్నలకు లబ్ధి..

12. 22,042 మందికి లబ్ధి చేకూరుస్తూ, గత ప్రభుత్వ నిర్వాకం కారణంగా నిషేధిత 22-A జాబితాలో చేరిన 33,494 ఎకరాల షరతులు గల పట్టాలను నిషేధిత 22-A జాబితా నుండి తొలగించి సర్వహక్కుల కల్పన..

జగనన్న ప్రభుత్వ విప్లవాత్మక చర్యలతో దశాబ్దాల భూ సమస్యలకు చరమగీతం - నూతన శకం ఆరంభం

శ్రీ. ధర్మాన ప్రసాద రావు, రెవెన్యూ, స్టాంప్స్, రిజిస్ట్రేషన్ శాఖామాత్యులు

గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ.వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి "పేదలకు భూ పంపిణీ.. భూములపై సర్వ హక్కుల కల్పన" కార్యక్రమాన్ని 17 నవంబర్, 2023 నాడు ఉదయం 10 గంటలకు ఏలూరు జిల్లా నూజివీడులో ప్రారంభిస్తారు.. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్లలో లైవ్ లో వీక్షించవచ్చు..

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

మాజిక్ / గత వారంరోజుల్లో జరిగిన ... (vertical)
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
నెల్లూరు
: fb.com/vaartha
PUBLISHED FROM NELLORETIRUPATHI, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, , NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
17-11-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 287, పేజీలు : 10+4 వెల : 6.50



## ఫైనల్‌కు భారత్-ఆసిస్

వరల్డ్‌కప్ రెండో సెమీఫైనల్‌లో ఆస్ట్రేలియా విజయం

3 వికెట్ల తేడాతో ఫైనల్‌కు చేరిన ఆసిస్

- 'ఆట'లో

'స్కిల్' కేసు: చంద్రబాబు పిటిషన్‌పై

# హైకోర్టు తీర్పు రిజర్వు



## బెయిలు పిటిషన్‌పై వాదనలు పూర్తి

**విజయవాడ,నవంబరు16,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్‌డెవలప్‌మెంట్ కేసులో విపక్షనేత చంద్రబాబు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో గురువారం వాదనలు ముగిసాయి.ఆ వెంటనే ఈ కేసులో తీర్పును రిజర్వు చేసినట్లు హైకోర్టు ధర్మాసనం ప్రకటించింది.చంద్రబాబు బెయిల్ పిటిషన్‌లో నిన్న వాదనలు విన్న తరువాత విచారణను ఈరోజుకు వాయిదా వేసింది. అంతకు ముందు చంద్రబాబు ఆరోగ్య పరిస్థితులపై హైకోర్టుకు ఆయన న్యాయవాదులు వైద్యుల నివేదిక అందించారు.ఈ నివేదికలో చంద్రబాబు గుండె విస్తరించదనే సమాచారంతో పాటు,ఇతర ఆరోగ్య సమస్యలపై పలు సూచనలు చేసింది.ఈ నేపథ్యంలో నేడు ఈ కేసు విచారణ సందర్భంగా సిఐడి తరపున అదనపు అడ్వోకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి చంద్రబాబు ఆరోగ్యంపై వైద్యులు ఇచ్చిన నివేదికలపై అనుమానాలను వ్యక్తం చేసారు.వైద్య నివేదికలోని అంశాలను బట్టి పరిశీలిస్తే చంద్రబాబు ఆరోగ్య స్దితిపై అసంబద్ధత కన్పిస్తోందన్నారు.

ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలన్నారు. అనుమానిత వ్యాధులుంటే చికిత్సలకు సూచించాలి గాని అందుకు భిన్నమైన వెసులుబాటును వైద్యులు కల్పించాలని ప్రయత్నించడమేమిటని వాధించారు. చంద్రబాబు తరపున సుప్రీంకోర్టు న్యాయవాది సిద్దార్ధలూథ్రా, మాజీ ఏజీ దమ్మాల

≫2

# పేదలకు 7.4 లక్షల ఇళ్లు

- ఇప్పటికే మహిళా లబ్ధిదారులకు అప్పగింత
- వచ్చే ఫిబ్రవరికి మరో 5 లక్షలు నిర్మాణం
- పావలా వడ్డీ రుణాలు మంజూరు
- ప్రభుత్వం ఇచ్చిన ఆస్తిని కాపాడుకోవాలి: సిఎం జగన్



**విజయవాడ, నవంబరు 16, ప్రభాతవార్తప్రతినిధి:.** రాష్ట్రంలో పేద ప్రజలకు చేసిన వాగ్దానానికి అనుగుణంగా ఇప్పటికే మొదటి విడుతలో ఇస్తామన్న ఇళ్లలో భాగంగా 7.43 లక్షల మందికి గృహాలను మహిళా లబ్దిదారులకు అందజేసామన్నారు.జనవరి మాసాంతానికిగాని,ఫిబ్రవరి నెల మొదటి వారం నాటికి మరో 5లక్షలు పూర్తి చేసి ఇస్తామన్నారు. రాష్ట్రంలో నిర్మాణ దశ చివరకు చేరుకున్న ఇళ్లు కాక,మరో మూడు లక్షల వరకు గృహాలు వివిధ నిర్మాణ దశలో ఉన్నాయన్నారు.వారికి సాధ్యమైతే నిర్దిష్ట వ్యవధిలో ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి అందిస్తామన్నారు, ఇళ్ల నిర్మాణ పనులు అత్యంత వేగవంతంగా జరుగుతున్నాయన్నారు.గురువారం తన క్యాంపు కార్యాలయంలో సిఎం జగన్ గృహనిర్మాణ శాఖపై సమీక్షను నిర్వహించారు.జగనన్న కాలనీల్లో మౌలిక వసతులు,జగన్న ఇళ్ల నిర్మాణం,టీడ్కో ఇళ్లపై ఆయన అధికారులను వివిధంశాలపై సమాచారాన్ని తీసుకున్నారు.ఆ అంశాల్లో అధికారులకు పలు ఆదేశాలు జారీ చేసారు.అధికారులు అందించిన నివేదికలను అనుసరించి ఆయన ఇళ్ళ నిర్మాణంపై మాట్లాడుతూ ఒక రాష్ట్ర చరిత్రలో ఒక పర్యాయంగా ఇన్ని ఇళ్ల నిర్మాణం చేసి అందించడం రికార్డు అన్నారు.

ఇప్పటి వరకు ఇళ్ల నిర్మాణం కోసం 12,72,143 మంది అక్కచెల్లెమ్మలకు పావలా వడ్డీకే రూ.36వేల చొప్పున రుణాలను అందించామన్నారు. రూ.4,483 కోట్ల రుణాలు అక్కచెల్లెమ్మలు అందుకున్నాం న్నారు. వారందరికి పావలా వడ్డీ రుణాలపై చెల్లించాల్సిన మిగిలిన వడ్డీ భారాన్ని ప్రభుత్వం భరించనుందన్నారు.ఇప్పటి వరకు తీసుకున్న రుణాలపై వడ్డీ డబ్బు విడుదలకు సన్నద్ధం కావాలని సిఎం జగన్ అధికారులకు ఆదేశించారు.జగనన్న కాలనీల్లో భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థ (అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్)ను, అంతర్గత దారులు, మంచినీటి సరఫరా, విద్యుత్తు సదుపాయం, పారిశుద్ద్యం కోసం ప్రత్యేక శ్రద్ద వహించాలని సిఎం జగన్ అన్నారు. ఈ క్రమంలో జరిగే పనుల్లో పూర్తి స్థాయిలో నాణ్యత ప్రమాణాలుండాలన్నారు. కాలనీలంటే ఇళ్ల సుముహంగా ఉండటం కాదన్నారు, అవసరాన్ని బట్టి వీటిని ఊళ్లుగా అభివృద్ధి చేయాలన్నారు. ఈ కాలనీల్లో సకల సదుపాయాలుండాలన్నారు. ఇవి మున్ముందు గ్రామాలు, నగరపంచాయతీలుగా అభివృద్ధి చెందే దిశలో చర్యలుండాలన్నారు.ప్రతి కాలనీలో విద్యాసంస్ద.విలేజీ క్లినిక్, బస్‌బేలు, ఇతర సదుపాయాలు అందుబాటులో ఉండాలన్నారు.మార్కెట్ నిర్వహణ ఉండాలన్నారు.ఈ కాలనీల్లో చేపట్టే ప్రతి పనిలోను క్వాలిటీ కన్పించాలన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా చెత్త సేకరణ కార్యక్రమంలో భాగంగా వినియోగించే ఆటోమేటిక్ ట్రక్కుల్లో ప్రతి దానికి

≫2



గురువారం విజయనగరం జిల్లా రాజాంలో జరిగిన సామాజిక సాధికార బస్సు యాత్ర బహిరంగసభలో మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు. సభకు హాజరైన అశేష ప్రజానీకం

# అభివృద్ధిలో ఉత్తరాంధ్ర మున్ముందుకు

గత నాలుగేళ్లుగా నిరంతర కృషిచేస్తున్న సిఎం జగన్

బిసి, ఎస్సీ, ఎస్టీలకు ఎన్నో వినూత్న పథకాలు

విజయనగరం జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

**రాజాం (విజయనగరం జిల్లా), నవంబరు 16 ప్రభాతవార్త:** రాజాం నియోజకవర్గంలో సామాజిక సాధికార బస్సు యాత్రలో భాగంగా గురువారం స్థానిక శాసనసభ్యులు కంబాల జోగులు అధ్యక్షతన జరిగిన భారీ బహిరంగ సభలో ఉత్తరాంధ్ర జిల్లాలో గల ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, నియోజకవర్గంలో గల ప్రజలు హాజరయ్యారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) ప్రసంగిస్తూ ఉత్తరాంధ్ర ప్రాంత అభివృద్ధికి ఏ ముఖ్యమంత్రి ఆలోచన చేయని విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆలోచించి ఈ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధికి ఎంతో కృషి చేస్తూ విద్య, వైద్యం మరియు పారిశ్రామికంగా అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలకు గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా జగనన్న ప్రభుత్వం 50శాతం రిజర్వేషన్ కల్పించి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి వారి స్థితిగతులను మెరుగుపర్చడానికి వివిధ సంక్షేమ పథకాల ద్వారా ఆర్థికంగా చేయూతనందిస్తున్న జగనన్న ప్రభుత్వం అని అన్నారు. రాజాం నియోజకవర్గ ప్రజలందరూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి మరియు స్థానిక శాసనసభ్యుడు కంబాల జోగులకు అండగా నిలవాలని కోరుతూ 2024 ఎన్నికల్లో 175 నియోజవర్గాలలో గెలుపూ లక్ష్యంగా ప్రతి ఒక్క వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రతిపక్షాలన్నీ ఏకమై పచ్చ మీడియా ద్వారా దృశ్య ప్రచారాలకు తెర లేపుతాయని వాటిని తిప్పికొట్టాల్సిన అవసరం ఎంతైనాఉందని ప్రజ

≫2

# ఫీజులు బకాయి పెట్టి విద్యార్థులతో చెలగాటమా?

రూ. 1,650 కోట్లు తక్షణమే విడుదల చేయాలి

పరీక్షలు నిర్వహించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్న కళాశాలలు

సిఎం జగన్‌కు నారా లోకేష్ బహిరంగ లేఖ



**అమరావతి, నవంబరు 16, ప్రభాతవార్త ప్రతినిధి:** విద్యార్థుల ఫీజు బకాయిలు రూ.1650 కోట్లు తక్షణమే విడుదల చేయాలని కోరుతూ టిడిపి జాతీయ ప్రధాన ప్రధానకార్యదర్శి నారా లోకేష్ సిఎం జగన్‌కు బహిరంగ లేఖ రాశారు. లేఖ సారాంశం ఇలా ఉంది.. విద్యాసంవత్సరం మొదలై నెలలు గడుస్తున్నా విద్యార్థుల ఫీజు బకాయిలు చెల్లించకపోవటంతో వారి భవిష్యత్ అగమ్యగోచరంగా మారిందని పేర్కొన్నారు. డిగ్రీ, పీజీ విద్యార్థులకు ప్రభుత్వం చెల్లించాల్సిన ఫీజు బకాయిలు రూ.1650కోట్లు పెండింగ్‌లో ఉంచటంతో కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులను పరీక్షలు రాయనీయటం లేదన్నారు. చదువు పూర్తయిన విద్యార్థులకు మార్కుల లిస్టులు, ఇతర సర్టిఫికెట్ల జారీని నిలిపి వేశాయన్నారు. పైచదువులు, ఉద్యోగ పరీక్షలు, ఇంటర్వ్యూలకు మార్కుల లిస్టులు, ఇతర సర్టిఫికెట్లు లేకా నానా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. డిగ్రీ మధ్యలో ఉన్న విద్యార్థులకు పరీక్షలకు దూరం అవుతున్నారన్నారు. లక్షలాది మంది విద్యార్థుల ఆందోళనలు దృష్టిలో ఉంచుకుని తక్షణమే ఫీజులు విడుదల చేయాలన్నారు. 2020-21 బకాయి రూ.600 కోట్లను చెల్లించేది లేదని తేల్చేసిన మీ సర్కారు, 2022-23లో నాలుగో టర్మ్ ఫీజులు రూ.600 కోట్లు చెల్లించాల్సి ఉందన్నారు.

నాలుగేళ్లుగా పిజి కోర్సుల బకాయిలు రూ.450 కోట్లు పెండింగ్‌లో ఉందన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో పిజి కోర్సులకు ఫీజులుచెల్లించగా, మీరువచ్చాక నిలిపేశారని తెలిపారు. విద్యాదీవెన, వసతి దీవెన ద్వారా పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలుచేస్తున్నామని ప్రచారం చేసుకుంటున్న మీరు ఈనాలుగున్నరేళ్లలో ఒక్క ఏడాది సకాలంలో విద్యార్థుల ఫీజురీయింబర్స్‌మెంట్ చేయలేదన్నారు. ఫీజులు చెల్లించాలనంటూ కాలేజీల నుంచి తీవ్రమైన ఒత్తిడితో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళనలోఉన్నారని పేర్కొన్నారు.. ఫీజులుకట్టలేదని కొన్నికాలేజీలు పరీక్షలు నిర్వహించకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురి

≫2



గురువారం మీడియాతో మాట్లాడుతున్న మంత్రి వేణుగోపాల కృష్ణ

## కులగణనతో చరిత్రాత్మక ప్రక్రియకు శ్రీకారం

పదేళ్లకోసారి జరిపిస్తాం: మంత్రి చెల్లుబోయిన వేణు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబరు 16, ప్రభాతవార్త:** జనాభా గణన మాదిరిగానే కులగణన కూడా 10 సంవత్సరాలకు ఒకసారి జరగాలని ముఖ్యమంత్రి సంకల్పించి కులగణనకు శ్రీకారం చుట్టారని రాష్ట్ర వెనుకబడిన తరగతులు సమాచార పౌర సంబంధాలు సినిమాటో గ్రఫీ మంత్రి సిహెచ్ వేణుగోపాలకృష్ణ పేర్కొన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లో మంత్రి పాత్రికేయులతోమాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా5600 పైచిలుకు వరకు కులాలు, ఉపకులాలు ఉన్నాయని, కులాల ఆకాంక్ష మేరకు వారికి ప్రాతి

≫2

# ధర్మారెడ్డికి టిటిడిలో చోటు ఎలా ఇస్తారు?

ఢిల్లీకి చెందిన దీనదయాళ్ తల్వార్ 14 సెక్షన్ల కింద కేసులు

జనవరిలో కేసు విచారణ, తేలేదాకా టిటిడినుంచి తప్పించాలి

అనర్హుడిని టిటిడిలో ఎలా కొనసాగిస్తారు?

మీడియాతో టిడిపి అగ్రనేత ఆనం వెంకట రమణా రెడ్డి



ఆనం వెంకట రమణారెడ్డి

**అమరావతి, నవంబరు 16, ప్రభాతవార్త ప్రతినిధి:** పరమ పవిత్రమైన తిరుమల క్షేత్రాన్ని జగన్‌మోహన్‌రెడ్డి, ధర్మారెడ్డి కలిసి తమ వ్యాపార దోపిడీ కేంద్రంగా మార్చారని టిడిపి అధికార ప్రతినిధి ఆనం వెంకట రమణారెడ్డి ధ్వజమెత్తారు. తిరుమల ఇఒ ధర్మారెడ్డిని ఇటీవలే సిఎం ఎఫ్ఎసి (ఫుల్ అడిషనల్ చార్జి) ధర్మారెడ్డిగా మార్చారన్నారు. ఢిల్లీలో ఇండియన్ డిఫెన్స్ సర్వీసెస్‌లో పనిచేస్తున్న ధర్మారెడ్డిని, జగన్‌రెడ్డి ఏరికోరి రాష్ట్రానికి తీసుకొచ్చారన్నారు. అసలు ఆయనకు టిటిడి అధికారిగా పనిచేసే అర్హతా ఉందా? అని ఆనం ప్రశ్నించారు. గురువారం టిడిపి జాతీయ కార్యాయలంలో ఆనం మీడియాతో మాట్లాడారు.. గతంలో వైఎస్ రాజశేఖర రెడ్డి సిఎం అయ్యాక, ధర్మారెడ్డిని తీసుకొచ్చి తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డులో నియమించారన్నారు.. అది మొదలు రాజశేఖర్‌రెడ్డి బతికున్నంత వరకు ఆయన అక్కడే కొనసాగారన్నారు. రాజశేఖర్‌రెడ్డి మృతి చెందిన సంవత్సరానికి ధర్మారెడ్డి తిరిగి

≫2



## ఆరోపణలపై బహిరంగ చర్చకు సిద్ధం

టిటిడిని ఎంతో అభివృద్ధి చేశా..

దేవుని చెంత నిజాయితీగా విధులు

మచ్చలేని నాలుగేళ్ల పాలన

- టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల,నవంబరు 16ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానంలో నిజాయితీ అధికారిగా సేవాభావంతో విధులు నిర్వహిస్తున్న టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డిపై తెలుగుదేశంపార్టీ అధికారప్రతినిధి ఆనం వెంకట రమణారెడ్డి చేసిన తీవ్ర ఆరోపణల్ని ఇఒ ఖండించారు. నిజాయితీగా పనిచేసే అధికారులపై రాజకీయాల కోసం ఆరోపణలు చేయడం మంచిదికాదన్నారు. అవాస్తవాలతో వ్యక్తిగత ఆరోపణలు చేయడం బాధాకరమని, వాస్తవాలు తెలుసుకుని ఉంటే బాగుండేదని అన్నారు. తనపై ఆనం చేసిన ఆరోపణలకు బహిరంగ చర్చకు సిద్దమని ధర్మారెడ్డి సవాల్ విసిరారు. గురువారం సాయంత్రం తిరుమల అన్నమయ్యభవనంలో మీడియా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టిటిడి నేత ఆనం వెంకట రమణారెడ్డి ధర్మారెడ్డిపైచేసిన పలు ఆరోపణలపై తీవ్రంగా ఖండించారు. తనపై 14 సెక్షన్ల క్రింద క్రిమినల్ కేసు నమోదైందని,

≫2

## రాజధాని రైతుల కౌలు చెల్లింపుపై హైకోర్టు తీర్పు రిజర్వు

**విజయవాడ,నవంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులు సకాలంలో కౌలు చెల్లించకపోవడంపై దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది. రైతుల తరపున సీనియర్ న్యాయవాది మురళీధర్ వాదనలు వినిపించారు.అమరావతి రాజధాని సమీకరణ రైతు సమాఖ్య,రాజధాని రైతు పరిరక్షణ సమితి పిటిషన్లు దాఖలు చేసాయి. ఇరు వైపులా వాదనలు పూర్తి రాజధాని పూర్తి కావడంతో న్యాయమూర్తి తీర్పును రిజర్వు చేసారు.రైతుల సోసైటీల పేరుతో పిటిషన్లు దాఖలు చేయడంపై సీఆర్డీఏ తరపు న్యాయమూర్తి అభ్యంతరం వ్యక్తం చేసారు. రాజధాని అమరావతి కోసం భూములు ఇచ్చిన చిన్న, సహకార రైతుల సంఖ్య,వివరాలను రైతుల తరపు న్యాయవాదిని న్యాయమూర్తి అడిగి తెలుసుకున్నారు.28,720మంది రైతులు 34,396. 96 ఎకరాలు ఇచ్చారని న్యాయవాది తెలిపారు.

**ప్రభుత్వ జీవోలు అంత గోప్యంగా ఉంచాల్సిన అవసరమేంటీ**

ప్రభుత్వ జీవోలపై గోప్యతపై హైకోర్టులో పలువురు పిటిషన్లు దాఖలు చేసారు.పిటిషన్లుప విచారణ జరపాలని న్యాయవాదులు ఉమేష్ చంద్ర. అంబటి సుధాకర్, బాలాజీ, శ్రీక్షాంత్‌లు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం ఎదుట ప్రస్తావించారు. 2021లో వేసిన పిటిషన్‌పై ఇంకా విచారణ జరుగుతోందని న్యాయమూర్తి దృష్టికి తెచ్చారు.70శాతం జీవోలను వెబ్‌సైట్‌లో ఉంచటం లేదని న్యాయవాది ఉమేష్‌చంద్ర కోర్టుకు తెలిపారు..దీనిపై స్పందించిన ధర్మాసనం జీవోలద్వారా హక్కులు సంక్రమిస్తాయి. ఆ హక్కులను మీరెలా కాలరాస్తారని ప్రభుత్వ న్యాయవాది తెలిపారు.పిటిషన్‌పై విచారణ చేపట్టాలని న్యాయవాదులుకోరడంతో వచ్చేబుధ వారం విచారణ చేపడతామని న్యాయస్థానం తెలిపింది.

# వాయుగుండం.. రెండు రోజులు వర్షసూచన

7లో

# గాజాలో కొనసాగుతోన్న ఇజ్రాయెల్ ఉగ్రవేట



## హమాస్ అధినేత హనియా ఇల్లు ధ్వంసం!

**గాజా, నవంబరు 16:** ఇజ్రాయెల్ దళాలు గాజాలో ఉగ్రవాదుల వేటను కొనసాగిస్తున్నాయి. ఈ క్రమంలోనే హమాస్ ఉగ్రవాద సంస్థ కీలక నేత, హమాస్ రాజకీయ అధిపతిగా పేరొందిన ఇస్మాయిల్ హనియా ఇంటిని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడిఎఫ్) ధ్వంసం చేసింది. ఆయన నివాసంపై ఫైటర్ జెట్‌లతో బాంబుల వర్షం కురిపించింది. ఇస్మాయిల్ హనియా ఇల్లు హమాస్ ఉగ్ర కార్యకలాపాలకు నిలయంగా మారిందని ఐడిఎఫ్ ఆరోపిస్తోంది. హమాస్ సంస్థకు చెందిన సీనియర్ నాయకులు, వ్యూహకర్తలు ఇక్కడే సమావేశమై ఇజ్రాయెల్‌పై దాడి వ్యూహాన్ని రచించినట్లు చెబుతోంది. అయితే, దాడి సమయంలో ఇంట్లో ఎవరైనాఉన్నారా?లేదా? అనే దానిపై స్పష్టత లేదు. హనియా పేరు తొలిసారిగి 1990లో వెలుగులోకి వచ్చింది. హమాస్ వ్యవస్థాపకుడు అహ్మద్ యాసిన్‌కు ఇతడు అత్యంత సన్నిహితుడు. రాజకీయ పరమైన సలహాలిస్తూ ఆయనకు కుడి భుజంగా మారాడు. 2004లో ఇజ్రాయెల్ దాడుల్లో అహ్మద్ యాసిన్ హతమైన తర్వాత.. హమాస్‌లో కీలక పాత్ర పోషించాడు. గురువారం జరిగిన దాడుల్లో హనియా నివాసంతోపాటు హమాస్ నౌకాదళానికి చెందిన వివిధ ఆయుధాలనుకూడా ధ్వంసం చేసినట్లు ఐడిఎఫ్ పేర్కొంది. హమాస్‌ను సమూలంగా నాశనం చేయడమే ధ్యేయంగా.. కీలక ప్రాంతాలపై దాడులకు దిగుతోంది. వెతికివెతికి పట్టుకొని మరీ హమాస్ ఉగ్రవాదులను హతమారుస్తోంది. ఈ క్రమంలోనే గాజాలోని అల్-షిఫా ఆస్పత్రిలోకి ప్రవేశించిన ఇజ్రాయెల్ దళాలు .. భారీ ఎత్తున ఆయుధాలను స్వాధీనం చేసుకున్నాయి.

**అల్-షిఫా ఆస్పత్రిలో ..హమాస్ ఆయుధాలు..!**

అల్-షిఫా ఆస్పత్రిలోని ఎంఆర్ఐ యూనిట్‌లో భారీగా ఆయుధాలు బయటపడ్డాయి. ఈ ఆస్పత్రిని హమాస్ తమ కమాండ్ సెంటర్‌గా వాడుకుంటోందని చెబుతున్న ఇజ్రాయెల్ అందుకు సంబంధించిన సాక్ష్యాలను విడుదల చేసింది. గాజాలోని అల్-షిఫా ఆస్పత్రిలోని ఎంఆర్ఐ భవనంలో పెద్ద ఎత్తున ఆయలుధాలు బయటపడ్డాయి. అందుకు సంబంధించిన వీడియోను ఐడీఎఫ్ తమ ఎక్స్ ఖాతాలో షేర్ చేసింది. ఎంఆర్ఐ గదిలో హమాస్‌కు చెందిన పలు బ్యాగులు కన్పించాయి. అందులో ఆయుధాలు, మందుగుండు సామాగ్రి ఉన్నాయి. ఏకే-47, గ్రనేడ్ల వంటి వాటిని అక్కడ భద్రపర్చినట్లుగా తెలుస్తోంది. అల్-షిఫా ఆస్పత్రిలో ఆయుధాలు బయటపడగానే ఇజ్రాయెల్ తమ ఆపరేషన్‌ను మరింత తీవ్రంగా చేసింది. ఈ ఆస్పత్రి కింద హమాస్ ప్రధాన కమాండ్ సెంటర్ ఉందని చెబుతున్న ఇజ్రాయెల్..ఆ టన్నెల్ నెట్‌వర్క్‌ను ఛేదించేందుకు ఇక్కడ భారీగా సోదాలు నిర్వహిస్తోంది. నిఘావర్గాల సాయంతో టన్నెల్ ప్రవేశమార్గాన్ని గుర్తించేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసింది. కాగా.. ఈ ఆస్పత్రిని కూల్చేయాలని ఇజ్రాయెల్ భావిస్తున్న పాలస్తీనా ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఆరోపించింది. అల్-షిఫా చుట్టు పక్కన బుల్డోజర్లను మోహరించినట్లు తెలిపింది. మరోవైపు ఇజ్రాయెల్-హమాస్ పోరులో ఆస్పత్రి వద్ద భయానక పరిస్థితులు నెలకొన్నాయి. ఈ వైద్యశాలలో నీరు విద్యుత్, ఔషధాల సరఫరా నిలిచిపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయితే, ఆస్పత్రిలో రోగులకు అవసరమైన ఔషధాలను తాము సరఫరా చేస్తున్నామని ఐడీఎఫ్ తెలిపింది.

**'కాల్పుల విరమణకు భారత్ కృషి చేయాలి'**

గాజాలో కాల్పుల విరమణకు ఇజ్రాయెల్-హమాస్‌తో చర్చలు జరపాలి పాలస్తీనా రాయబారి అద్నాన్ అబు అల్‌హజా భారత ప్రభుత్వాన్ని కోరారు. హమాస్‌ను లక్ష్యంగా చేసుకుని గాజాపై ఇజ్రాయెల్ చేస్తున్న దాడుల్లో తమ పౌరుల ప్రాణాలు కోల్పోవడంపై భారత్‌లోని పాలస్తీనా రాయబారి అద్నాన్ అబుఅల్‌హైజా ఆందోళన వ్యక్తం చేశారు. ఆయన ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఇజ్రాయెల్ దాడుల్లో నిత్యం ఎంతోమంది అమాయకులు మృత్యువాత పడుతున్నారని, ఇజ్రాయెల్-హమాస్ కాల్పుల విరమణ చేయాల్సిన భారత్ పిలుపు నివ్వాలని కోరారు. అంతేకాకుండా, యుద్ధం కారణంగా దుర్భర జీవితం గడుపుతున్న పాలస్తీనా ప్రజల సమస్యలు ఆయన వివరించారు. 40రోజులు ఇంధనం, ఆహారం లేకుండా ఒక దేశాన్ని ఊహించుకోండి. అది ఎంత కష్టంగా ఉంటుంది. కరోనా సమయంలో కూడా ఇలా జరగలేదు. యుద్ధంలో ఎంతో మంది చనిపోయారు. ఎటు చూసినా మృతదేహాలు.. దాని కారణంగా అంటు వ్యాధులు వ్యాపిస్తాయని ఆందోళన చెందుతున్నాం. ఇందుకోసం తక్షణమే కాల్పుల విరమణ ఎంతో అవసరం. దీనికి అంగీకరించేలా ఇజ్రాయెల్-హమాస్‌తో భారత్ దౌత్యపరమైన చర్యలు జరపాలి. ఈ విషయంలో వారిపై ఒత్తిడి తీసుకురావాలి. దీన్ని గురించి గతంలోనూ భారత ప్రభుత్వంతో మాట్లాడాను. అంతేకాకుండా, గాజా ప్రజలకు మానవతా సాయం కోసం సరిహద్దులను తెరవడానికి ఇజ్రాయెల్‌తో దౌత్యపరమైన చర్యలు జరపాలి అని అద్నాన్ అన్నారు.



# చైనాలో ఘోర అగ్నిప్రమాదం 26 మంది మృతి

**బీజింగ్,నవంబరు 16 :** చైనాలో ఘోర అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో 26 మంది మరణించారు. వివరాల్లోకి వెళితే.. ఉత్తర చైనాలోని షాంగ్జి ప్రావిన్స్‌లోని లిషి జిల్లాలో లియులియాంగ్ నగరంలో ఉన్న ఐదు అంతస్తుల భవనంలో ఓ ప్రైవేటు బొగ్గుగని సంస్థ కార్యాలయం ఉంది. గురువారం ఉదయం సుమారు ఏడు గంటల ప్రాంతంలో భవనం రెండో అంతస్తులో మంటలు చెలరేగాయి. అవి మిగిలిన అంతస్తులకు వ్యాపించడంతో సుమారు 90 మంది సిబ్బంది భవనం లోపల చిక్కుకుపోయారు. మంటల తీవ్రత పెరగడంతో భవనంలోపల ఉన్న వారిలో 26 మంది మృతి చెందారు. మరో 60 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు.ప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే సహాయక బృందాలు ఘటనా స్థలికి చేరుకుని గాయపడిన వారిని స్థానిక ఆసుపత్రి తరలించాయి. ప్రమాదానికిగల కరాణాలపై విచారణ చేపట్టినట్లు స్థానిక అధికారులు తెలిపారు. చైనాలోని భవన సముదాయాలు, కర్మాగారాల్లో అగ్ని ప్రమాదాలు సర్వసాధారణమైపోయాయి. ఇక్కడ భద్రతా ప్రమాణాలు సరిగా అమలు చేయని కారణంగా తరచుగా పరిశ్రమలు, భవన సముదాయాలోలన అగ్ని ప్రమాదాలు చోటు చేసుకుంటూన్నాయి. గతేడాది నవంబరులో అన్యాంగ్ నగరంలోని ఓ కర్మాగారంలో జరిగిన అగ్నిప్రమాదంలో 38 మంది చనిపోయారు. అంతకు ముందు ఏడాది అక్టోబరులో షెన్‌యాంగ్‌లో జరిగిన పేలుడులో ముగ్గురు చనిపోగా .. 30మంది గాయపడ్డారు. 2015 లో టింజన్‌లోని రసాయనాల గోదాముల్లో జరిగిన వరుస పేలుళ్లలో 175 మంది మృతిచెందారు.

# సిరియా అధ్యక్షుడికి ఫ్రాన్స్ అరెస్టు వారంట్

**పారిస్, నవంబరు 16:** యుద్ధ నేరాలకు పాల్పడ్డారనే అభియోగాలపై సిరియా అధ్యక్షుడు బషర్ అషద్, అతని సోదరుడు, మరో ఇద్దరు సైనిక జనరళ్లపై ఫ్రెంచ్ న్యాయస్థానం బుధవారం అంతర్జాతీయ అరెస్టు వారంట్‌ను జారీ చేసింది. దౌమా, తూర్పు గౌతా ప్రాంతాల్లో తిరుగుబాటుదారుల ఆధీనంలో ఉన్న డమస్కస్ సబర్బన్ ప్రాంతాలపై 2013 ఆగస్టులో రసాయన ఆయుధాలతో జరిపిన దాడుల్లో వెయ్యి మంది మృతి చెందగా, వేలాది మంది గాయపడ్డారు. దీనిపై ప్యారిస్ జ్యుడీషియల్ కోర్టు 2021లో విచారణ ప్రారంభించింది. అధ్యక్షుడు అషద్‌తోపాటు ఆయన సోదరుడు మహెర్ అషద్ దాడులకు బాధ్యులని కోర్టు నిర్ధారించింది.



# సునాక్‌లో నాయకత్వ లక్షణాలు లేవు: బ్రేవర్మన్

**లండన్,నవంబరు 16 :** బ్రిటన్ ప్రధాని రిషి సునాక్‌పై బ్రేవర్మన్ విరుచుకుపడ్డారు. సునాక్ నాయకత్వ లక్షణాలు లేవని.. దేశంలో జరుగుతున్న విద్వేష ర్యాలీపై చర్యలు తీసుకోవడంలో ఆయన ఘోరంగా విఫలమయ్యారని ఆరోపిస్తూ ఓ లేఖ విడుదల చేశారు. కొద్దిరోజుల క్రితం లండన్‌లో పాలస్తీనా మద్దతుదారుల ర్యాలీని నియంత్రించడంలో పోలీసుల తీరుపై బేవర్మన్ విమర్శలు చేయడంతో ఆమెను మంత్రి వర్గం నుంచి తొలగించారు.'ప్రధాని అభ్యర్థిగా మీరు పోటీలో ఉన్నప్పుడు.. పలు అంశాలపై మీరిచ్చిన హామీల కరాణంగానే.. నేను మీకు మద్దతిచ్చాను. వాటిలో అక్రమ వలస చిన్నపడవల ద్వారా బ్రిటన్‌లోని ప్రవేశించే వారి కట్టడి, నార్తర్న్ ఐలాండ్ ప్రొటోకాల్‌తోపాటు పలు కీలక అంశాలకు సంబంధించి మీరు హామీ ఇచ్చారు. కానీ, వాటిని నెరవేర్చడంలో విఫలమమయ్యారు. మీ నిర్ణయాలు పని చేయడం లేదు. ఎన్నికల్లో ఓటమిని ఎదుర్కొనక ముందే మీ పనితీరును మార్చుకోవాలి. బ్రిటన్‌లో జరుగుతున్న ర్యాలీలు, అతివాదంపై మీరు చర్యలు తీసుకోలేకపోతున్నారు. మీ స్పందన బలహీనంగా ఉంది. ఈ దేశ ప్రధానికి ఉండాల్సిన నాయకత్వ లక్షణాలు మీలో లేవు' అని బేవర్మన్ లేఖలో పేర్కొన్నారు.

# మా నిర్ణయంతోనే చమురు ధరలకు కళ్లెం

## విదేశాంగ మంత్రి జైశంకర్

**లండన్,నవంబరు 16 :** రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయడం ద్వారా అంతర్జాతీయంగా మార్కెట్ ధరలు పెరగకుండా నియంత్రించగలిగామని కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ అన్నారు. రష్యా-ఉక్రేయిన్ యుద్ధ సమయంలో భారత్ తన కొనుగోలువిధానాలద్వారా చమురు, గ్యాస్ ధరలు పెరగకుండా అంతర్జాతీయ ద్రవ్యోల్బణాన్ని నియంత్రించగలిగిందన్నారు. ఐదు రోజుల పర్యటన నిమిత్తం బ్రిటన్‌లో పర్యటిస్తున్న ఆయన లండన్‌లో భారత హైకమిషన్ కార్యాలయంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు. సందర్భంగా చమురు కట్టడి చేసినందుకు మిగిలిన దేశాలు భారత్‌కు కృతజ్ఞతలు చెప్పాలని వ్యాఖ్యానించారు. 'భారత కొనుగోలు విధానాల ద్వారా అంతర్జాతీయ చమరు, ఇంధన మార్కెట్లు ధరల ఒడిదొడుకులకు గురికాకుండాచేసింది. అంతర్జాతీయ ద్రవ్యోల్బణం అదుపు తప్పకుండా చూసేందుకు ఇది ఉపయోగ పడింది. అందుకు భారత్‌కు ప్రపంచ దేశాలు కృతజ్ఞత చెప్పాలి. ఒకవేళ రష్యానుంచి భారత్ చమురు కొనుగోలుచేయకుంటే.. అంతర్జాతీయ మార్కెట్లలో చమురు విక్రేతల వద్దకే మేము కూడా వెళ్లాల్సి వచ్చేది. అప్పుడు చమురు ధరలు ఊహించనంతగా పెరిగేవి అన్నారు.

# తెలంగాణలో అత్యధిక ద్రవ్యోల్బణం



గురువారం హైదరాబాద్‌లో మాట్లాడుతున్న కేంద్ర మాజీ మంత్రి చిదంబరం

### పొరుగు కంటే గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు అధికం

### ఇబ్బందులను అధిగమించి తెలంగాణను ఇచ్చాం

### చరిత్ర తెలియని కెసిఆర్.. తెలంగాణ స్టేట్ కాదు.. మద్రాస్ స్టేట్‌లో ఉండేది

### 12 మంది సిఎం అభ్యర్థులు కాంగ్రెస్ నాయకత్వ సమర్థతకు నిదర్శనం

### లిక్కర్ స్కామ్‌లో కవిత పాత్ర తెలియదు

### కాంగ్రెస్ అగ్రనేత, కేంద్ర మాజీ మంత్రి చిదంబరం

**హైదరాబాద్, నవంబరు16,ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ఆర్థికనిర్వహణ,పాలనా వైఫల్యం కారణంగా దేశంలోనే తెలంగాణలోనే అత్యధికంగా ద్రవ్యోల్బణం వుందని కేంద్ర మాజీ మంత్రి పి.చిదంబరం అన్నారు. గాంధీభవన్‌లో గురువారం విలేకరులతో మాట్లాడుతూ నిత్యావసరాల ధరలు తెలంగాణలో జాతీయ సగటు కన్నా ఎక్కువగా ఉన్నాయని ఆయన ఆవేదన చెందారు. పెట్రోల్,డీజిల్,గ్యాస్ ధరలు తెలంగాణలోనే అధికంగా వుండటానికి కారణం ఇక్కడి ప్రభుత్వం వ్యాట్ టాక్స్‌ను ఎక్కువ మొత్తంలో విధించడమే అని చిదంబరం అభిప్రాయపడ్డారు. తెలంగాణలో నిరుద్యోగ రేటు పురుషుల్లో 7.8శాతంవుంటే మహిళల్లో 9.5శాతం ఉందని అన్నారు. గ్రామీణ నిరుద్యోగ రేటు జాతీయ సగటు కన్నా తెలంగాణలో ఉంది. తెలంగాణ రాష్ట్రంలో ఒకలక్షా 91వేల పోస్టులు ఖాళీగా వున్నాయి. 20వేల టీచర్‌పోస్టులు భర్తీ చేయకపోవడంతో ప్రభుత్వ పాఠశాలలో పిల్లల చదువులు చట్టుబండలైనాయి. టిఎస్‌పిఎస్‌సిలో 22లక్షల మంది నిరుద్యోగులు రిజిస్టర్ అయ్యారు వారికి నిరుద్యోగ భృతి చెల్లించడంలో విఫలమైనది ప్రభుత్వం. రాష్ట్రంలో అప్పులు రూ. 3.66 కోట్లకు పెరిగాయి. ఏటేటా అప్పులు భారీగా పెరిగాయి. ఫలితంగా ఒక్కొక్కరిపై 96వేల రూపాయల అప్పు భారంపడింది. దీనితో సంక్షేమ పథకాల అమలు కూడా కష్టంగా మారింది. విద్యవైద్యంకు కేటాయింపులు దారుణంగా పడిపోయాయి. పోషకాహార లోపం తీవ్రంగా వుంది. పివి నరసింహారావు ప్రధానిగా ఉన్నప్పుడు ఆర్థిక వ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణలు దేశాభివృద్ధికి కారణమాయ్యాయి. కెసిఆర్ అన్నిరంగాల్లో విఫలమైనారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఒక్క అవకాశంఇవ్వాలి. ఆరు గ్యారెంటీలను అమలు చేస్తాం. తెలంగాణ ఏర్పాటు ప్రక్రియకు సంబంధించి 2009 డిసెంబర్9న చేసిన ప్రకటనతో నాకు తెలంగాణ ప్రజలకు మంచిఅనుబంధం ఏర్పడింది. ఆప్రకటనచేయడం ఇంకా నాకుగుర్తు అని అన్నారు. ఎన్ని ఇబ్బందులుఉన్నా మాటతప్పకుండా తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చామని ఆయన తెలిపారు. కెసిఆర్ ఒక్కడే ఉద్యమం చేశాడని అంటే పొరపాటు ప్రజలకి సంబంధం లేదని చెప్పాలని అనుకుంటుంటే తప్పు ప్రజలు ఆయనకు వచ్చే ఎన్నికలలో గుణపాఠం చెప్తారని ఆయన జోస్యం చెప్పారు. తెలంగాణ ఉద్యమం ప్రజాఉద్యమం ప్రజల పోరాటం అని చిదంబరం పేర్కొన్నారు.

ఏపి కోసం పొట్టి శ్రీరాములు దీక్ష చేసి ప్రాణత్యాగం చేశారు. ఆయన త్యాగం కన్నా కెసిఆర్ దీక్ష గొప్పది కాదని విమర్శించారు. కెసిఆర్‌కు చరిత్ర సరిగా తెలిసి ఉండదు.. తెలంగాణ సేట్ కాదు మద్రాసు రాష్ట్రంగా ఉండేది. తెలుగు మాట్లాడే వాళ్లంతా ఒక రాష్ట్రంగా ఏర్పాటులో భాగంగా ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది. కానీ కెసిఆర్ భిన్నంగా చెప్పారు. కెసిఆర్ అప్పట్లో ఈ విషయంలో నాకు ఏంచెప్పారు నేను ఏం చెప్పాను అనేది మా ఇద్దరికి తెలుసుఅని చిదంబరం అన్నారు. తెలంగాణ బిల్లు పాస్ అవడానికి ముందు బిల్లు పాస్ అయ్యాక ఏం మాట్లాడారో మాకు తెలుసు అని చిదంబరం తెలిపారు. కెసిఆర్ లాగా వ్యక్తుల సామర్థ్యం గురించి మాట్లాను ప్రతీ జనరేషన్‌లో ఓ మంచి నాయకుడు వస్తారు. కాంగ్రెస్‌లో 12 మంది సిఎం అభ్యర్థులు ఉన్నారంటే అది కాంగ్రెస్ బలం మాత్రమే నాయకత్వ సమర్థతకు అది నిదర్శనం అని చిదంబరం అన్నారు. లిక్కర్ స్కామ్‌లో కవిత పాత్ర గురించి తెలియదని ఎఫ్ఐఆర్ చార్జ్‌షీట్ కూడా చదవలేదని ఆయన తెలిపారు.

# ఏకమయ్యాం.. విజయం సాధిస్తాం: రాహుల్

**జైపూర్,నవంబరు 16 :** రాజస్థాన్ ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో జైపూర్‌లో ప్రచారానికి కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీని సిఎం అశోక్ గహ్లోత్, సచిన్ పైలైట్ సంయుక్తంగా ఆహ్వానించారు. ఈ సంద ర్భంగా వారినిచూసిన రాహుల్ చిరునవ్వులు కురిపించారు. మనం ఏకమ య్యాం.. రాష్ట్రంలో విజయం సాధిస్తాం. అని అన్నారు. రాజస్థాన్‌లో సీనియర్ నాయకులు అశోక్ గహ్లోత్, సచిన్‌పైలెట్‌కు మధ్య కొద్ది రోజులుగా విభేదాలు నడుస్తున్నాయి. గత ప్రభుత్వం ఏర్పాటులో తనవర్గీయులకు అన్యాయయం జరి గిందని సచిన్ పైలెట్.. సిఎం అశోక్ గహ్లోత్‌పై తిరుగుబాటు యత్నం చేశారు. ఆ తర్వాత ఆయన తన ఉపముఖ్యమంత్రి, పార్టీ రాష్ట్ర అధ్యక్షుని పదవులను కోల్పోయారు. పార్టీ కేంద్ర అధిష్టానం కల్పించుకుని అప్పటికి సద్దుమణిగేలా చేసింది. అప్పటి నుంచి ఇద్దరు నేతల మధ్య విభేదాలు కొనసాగుతున్నాయి. రాజస్థాన్‌లో నవంబర్ 25న పోలింగ్ జరగనుంది. ఇప్పటికి అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ సాంప్రదాయాన్ని తిరగరాస్తామని ధీమాతో ఉంది. అటు.. ప్రతిపక్షం ఈసారి అధికారాన్ని చేజిక్కించుకోవాలని చూస్తోంది.

# బిజెపి మేనిఫెస్టోలో మహిళా సాధికారతకు పెద్దపీట

## జైపూర్‌లో విడుదల చేసిన పార్టీ అధ్యక్షుడు జెపి నడ్డా



**జైపూర్, నవంబరు 16:** రాజస్థాన్‌లో ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రతిపక్ష బిజెపి కీలకమైన మేనిఫోస్టోని విడుదల చేసింది. బిజెపి జాతీయాధ్యక్షుడు జెపి నడ్డా పార్టీ నేతలతో కలిసి జైపూర్‌లోని పార్టీ ప్రధాన కార్యాలయంలో మేనిఫెస్టో రిలీజ్ చేశారు. బిజెపి మహిళా సాధికారత మీద ఎక్కువగా దృష్టి పెట్టినట్లు కనిపిస్తోంది. ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ నేతృత్వంలోని ప్రభుత్వ హయాంలో జరిగిన పేపర్ లీక్ కేసులను విచారించేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేస్తామని బిజెపి హామీ ఇచ్చింది. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి, రాజస్థాన్ బిజెపి అధ్యక్షుడు సిపిజోషి, వసుంధరరాజే, గజేంద్రసింగ్ షెకావత్, సతీష్ పూనియా తదితర నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్, మహిళా సాధికారత, పేద, బడుగు బలహీనవర్గాలను ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా మేనిఫోస్టోని రూపొందించినట్లు నడ్డా పేర్కొన్నారు.

# నేడు మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్‌లో ఎన్నికలు



**భోపాల్, నవంబర్ 16:** మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల సంగ్రామానికి రంగం సిద్ధమైంది. రాష్ట్రంలో ప్రచార పర్వంముగిసింది. 230 అసెంబ్లీస్థానాలకు ఒకే విడతగా నేడు పోలింగ్ జరగనుంది. 230 స్థానాల్లో 2,533 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకొంటున్నారు. దాదాపు 5.6 కోట్ల మంది తమ ఓటు హక్కు వినియోగించుకొంటున్నారు. రాష్ట్రంలో బిజెపి, కాంగ్రెస్ మధ్య ప్రధాన పోటీ నెలకొంది. ఆయా పార్టీలు కీలక నేతలను రంగంలోకి దింపి ప్రచారంతో హోరెత్తించాయి. బిజెపి తరపున ప్రధాని మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, ఇతర కేంద్ర మంత్రులు, పలు రాష్ట్రాల సిఎంలు, తదితర నేతలు ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో గత కాంగ్రెస్ ప్రభుత్వాలు అవినీతిలో మునిగిపోయాయని, ప్రజాధనాన్ని లూటీ చేశాయని విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తే విద్యుత్ కోతలు, నీటి సంక్షోభం, మౌలిక సదుపాయాల లేమి వంటి పరిస్థితులు తలెత్తుతాయని ప్రచారం చేశారు. కాంగ్రెస్ నుంచి ప్రచారం చేపట్టిన ఖర్గే, రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ ఇతర సీనియర్ నేతలు కులగణన, ఒబిసి సంక్షేమం వంటి హామీలను ప్రధానంగా ప్రస్తావించారు. ప్రభుత్వం, సిట్టింగ్ ఎమ్మెల్యేలపై ప్రజల్లో వ్యతిరేకత, అవినీతి ఆరోపణలు వెరసి ఓటమి భయంతో బిజెపి ఈ సారి పలువురు కేంద్ర మంత్రులు, ఎంపిలను బరిలోకి దింపింది.

శివరాజ్‌సింగ్ చౌహాన్‌పై వ్యతిరేకత నేపథ్యంలో ఆయన్ను సిఎం అభ్యర్థిగా బిజెపి ఫోకస్ చేసినట్లుగా కనిపించలేదు. కమలం పార్టీ ప్రధానంగా మోడీ చరిష్మానే నమ్ముకొన్నది. కాగా, రాష్ట్రంలో బిజెపి 50 శాతం కమిషన్ సర్కార్‌ను నడుపుతున్నది. ధరలు పెచ్చరిల్లిపోయాయని, నిరుద్యోగం పెరిగిందని ప్రతిపక్ష కాంగ్రెస్ విస్తృతంగా ప్రచారం చేసింది. గత 18 యేళ్ల బిజెపి పాలనలో 250కి పైగా మేజర్ స్కామ్‌లు జరిగాయని ఆరోపిస్తూ ఇటీవల ఒక లిస్టు కూడా విడుదల చేసింది. మరోవైపు బిజెపిలో నేతల మధ్య విభేదాలు కలవరపరుస్తున్నాయి. పార్టీ అధిష్టానం, రాష్ట్ర నేతల తీరుపై మాజీ సిఎం ఉమాభారతి తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. కాంగ్రెస్ పరిస్థితి మరో విధంగా ఉన్నది. పార్టీలో నేతలు దిగ్విజయ్, కమల్‌నాథ్ మధ్య విభేదాలు ఉన్నాయి. ఇండియా కూటమిలో మిత్రపక్షాలుగా ఉన్న ఎస్పీ, ఆప్, జెడియూ వంటి పార్టీలు విడిగా పోటీచేస్తున్నాయి.

**చత్తీస్‌గఢ్‌లో రెండో విడత 70 అసెంబ్లీ స్థానాల్లో ఎన్నికలు**

చత్తీస్‌గఢ్ అసెంబ్లీ రెండో విడత ఎన్నికలు నేడు జరుగనున్నాయి. 22 జిల్లాల్లోని 70 స్థానాల్లో పోలింగ్ జరుగుతుంది. వీటిలో నక్సల్ ప్రభావిత బంద్రనవాగఢ్ నియోజవకవర్గం ఉన్నది. మొత్తంగా 70 స్థానాల్లో 958 మంది అభ్యర్థులు పోటీపడుతున్నారు. సిఎం భూపేశ్ బఘేల్ పోటీచేస్తున్న పాటన్ స్థానం ఈ దశలోనే ఉన్నది. దాదాపు 1.63 కోట్ల మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. 700 సంగ్వారి పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల సిబ్బందిగా కేవలం మహిళలే ఉంటారని ఓ అధికారి తెలిపారు. ఈ నెల 7న మొదటి విడతలో భాగంగా 20 నియోజకవర్గాల్లో ఎన్నికలు జరిగిన విషయం తెలిసిందే. రెండో దశ ఎన్నికలకు బుధవారం సాయంత్రంతో ప్రచారం ముగిసింది. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బిజెపి పెద్దఎత్తున ప్రచారం నిర్వహించాయి.



# చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఓ నియంత: బైడెన్

**వాషింగ్టన్, నవంబరు 16:** రెండు అగ్రరాజ్యాల అధ్యక్షులు జోబైడెన్, జిన్‌పింగ్ బుధవారం భేటీ అయ్యారు. ఆసియా-పసిఫిక్ ఆర్థిక సహకార మండలి (ఎపిఇసి) శిఖరాగ్ర సదస్సులో భాగంగా దాదాపు ఏడేళ్ల తర్వాత ఇద్దరు నేతలు సమావేశమయ్యారు. ఈ సమావేశం తర్వాత బయటకు వచ్చిన అమెరికా అధ్యక్షుడు జో బైడెన్.. చైనాఅధ్యక్షుడు జిన్‌పింగ్‌ను నియంతగానే విశ్వసిస్తున్నానని చెప్పారు. చైనా ప్రభుత్వం, తమ ప్రభుత్వానికి చాలా తేడా ఉంటుందని అన్నారు. జిన్‌పింగ్‌ను నియంతగానే చూస్తున్నారా..? అని ఓ జర్నలిస్టు అడిగిన ప్రశ్నకు ఈ మేరకు సమాధానమిచ్చారు. ఇరు దేశాల మధ్య వాణిజ్య పోరు నడుస్తున్న నేపథ్యంలో బైడెన్ మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఈ యేడాది జూన్‌లోనూ బైడెన్ ఇదే మాట మాట్లాడారు. అప్పట్లోనే బైడెన్ తీరును చైనా ఖండించింది. మరోసారి అలాంటి వ్యాఖ్యలు చేయడం వివాదానికి దారి తీసేలా కనిపిస్తోంది.

PMKVY PRADHAN MANTRI KAUSHAL VIKAS YOJANA | MINISTRY OF SKILL DEVELOPMENT & ENTREPRENEURSHIP GOVERNMENT OF INDIA | Skill India | N·S·D·C


**ప్రధాన మంత్రి కౌశల వికాస యోజన 4.0 (2023-24) క్రింద ఆసక్తి గల సంస్థల నుండి శిక్షణ ప్రతిపాదనకు అభ్యర్థన**

నైపుణ్యాభివృద్ధి మరియు సంస్థాగత వ్యాపారాభివృద్ధి మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో భారత ప్రభుత్వం యొక్క నైపుణ్యాభివృద్ధి పతాక స్థాయి పథకంగా ప్రధాన మంత్రి కౌశల వికాస యోజన (PMKVY) మకుటాయమానమైన పథకం. జాతీయ నైపుణ్యాభివృద్ధి కార్పొరేషన్ (NSDC) ఈ పథకాన్ని అమలు చేసే ఏజెన్సీగా, పరిశ్రమలు, పరిశ్రమల అసోసియేషన్‌లు, సమాజ ఆధారిత సంస్థలు, స్టార్ట్-అప్‌లు వగైరాల వివిధ సంస్థల నుండి PMKVY 4.0 (2023-24) క్రింద నైపుణ్యాభివృద్ధి శిక్షణ కొరకు దరఖాస్తులు కోరుతోంది. తదుపరి సమాచారానికి దయచేసి www.nsdcindia.org యొక్క నోటీస్ సెక్షన్ లేదా www.pmkvyofficial.org చూడండి.

CBC 63113/12/0001/2324

# రానున్నది టిడిపి, జనసేన సంకీర్ణ ప్రభుత్వం

## బాలయ్య నోట జై జనసేన నినాదాలు



సమన్వయ కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే బాలకృష్ణ

**హిందూపురం, నవంబర్ 16 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్‌లో రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన పార్టీల సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడనుందని హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ చెప్పారు. శ్రీసత్యసాయి జిల్లా హిందూపురంలో బాలయ్య పర్యటనకు వచ్చిన సందర్భంగా గురువారం స్థానిక ఎమ్మెల్యే నివాసం వద్ద తెలుగుదేశం, జనసేన పార్టీల సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. బాలకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా టిడిపి అధ్యక్షులు పార్థసారధి పాల్గొన్నారు. బాలకృష్ణ మాట్లాడుతూ పవన్‌కళ్యాణ్ స్వయంగా టిడిపితో పొత్తు పెట్టుకునేందుకు ముందుకు వచ్చారని తద్వారా ఏపిలో రాక్షసపాలన ముగింపు కానుందన్నారు. రెండు పార్టీల కార్యకర్తలు సుశిక్షితులైన సైనికుల్లా మహా యుద్ధంలో పాల్గొనేందుకు సిద్ధంగా వుండాలని పిలుపునిచ్చారు. బాలకృష్ణ టిడిపి కండువాపై జనసేన పార్టీ కండువా వేసుకుని జై తెలుగుదేశం, జై జనసేన అంటూ పలుమార్లు నినాదాలు చేశారు. ప్రస్తుతం తాము ప్రతిపక్షంలో వున్నప్పటికి లేపాక్షి మండల గలిబిపల్లిలో 40 లక్షల రూపాయల నిధులతో రోడ్డు నిర్మాణం చేస్తున్నామన్నారు. హిందూపురంలో వైసిపి ప్రభుత్వం ఒక రోడ్డు గానీ కనీసం గుంతలు కూడా పూడ్చలేదని ఎద్దేవా చేశారు. నవరత్నాల పథకం డబ్బు ఎవడబ్బ సొమ్ము అని మన డబ్బే తిరిగి మనకే ఇస్తున్నారని వివరించారు. అప్పుల ఊబిలో రాష్ట్ర ప్రభుత్వం కూరుకపోయిందన్నారు. కొటిపి వద్ద టిడ్‌కో పథకం కింద 2800 ఇళ్లను తాము నిర్మిస్తే ఇంతవరకు అవి ప్రారంభానికి నోచుకోలేదన్నారు. అమరావతిలో రైతులు ఉద్యమాలు చేస్తుంటే వారిని పెయిడ్ ఆర్టికల్స్ అని వైసిపి పాలకులు విమర్శించారన్నారు. వైజాగ్‌లో జరిగిన పారిశ్రామిక సదస్సులో లక్షల కోట్ల పరిశ్రమలు తెచ్చామని చెప్పుకున్న ప్రభుత్వం ఇంత వరకు కనీసం ఒక్క ఇండస్ట్రీ అయినా ముందుకు వచ్చిందా అని ప్రశ్నించారు. అందుకే పరిశ్రమల సదస్సులో పాల్గొన్న వారంతా సైడ్ ఆర్టిస్టులు అని కామెంట్ చేశారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి అంబికా లక్ష్మినారాయణ, మున్సిపల్‌మాజీచైర్మన్ జెవి అనిల్‌కుమార్, జనసేన పార్టీ ఇన్‌చార్జ్ ఆకుల ఉమేష్, మీడియా కో ఆర్డినేటర్ చంద్రమోహన్‌యాదవ్, పట్టణాధ్యక్షులు రమేష్, రాష్ట్ర కార్యదర్శి అంజనప్ప, ఎమ్మెల్యే రాజకీయ కార్యదర్శి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు. కాగా బుధవారం రాత్రి పెళ్లి ఫంక్షన్‌లో పాల్గొని తిరిగి ఇంటికి వెళుతున్న బాలయ్య కాన్వాయ్‌ని స్థానిక మేళాపురం సర్కిల్ సమీపంలో ఒక వైసిపి కార్యకర్త అడ్డుకుని బాలకృష్ణ వాహనంపై ప్లకార్డు విసిరికొట్టాడు.

# తిరుపతిలో జిఎస్టీ భవన్‌కు భూమిపూజ

## వర్చువల్ విధానంలో పాల్గొన్న కేంద్ర ఆర్థిక మంత్రి

## భూమిపూజ శిలాఫలకాన్ని ఆవిష్కరించిన సిబిఐసి చైర్మన్



**తిరుపతిరూరల్, నవంబర్16 ప్రభాతవార్త:** ఆధ్యాత్మిక ప్రదేశమైన తిరుపతిలో జీఎస్టీ కమిషనరేట్ (జీఎస్టీ భవన్) కార్యాలయాన్ని నిర్మించడం సంతోషమని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. గురువారంలో తిరుపతిలో నూతనంగా నిర్మించబోయే సెంట్రల్ జీఎస్టీ కమిషనరేట్ (జీ ఎస్టీ) కార్యాలయ భవనానికి కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ వర్చువల్ విధానంలో భూమిపూజలో పాల్గొన్నగా సిబిఐసి చైర్మెన్ సంజయ్‌కుమార్ అగర్వాల్ సంబంధిత అధికారులతో కలిసి శంఖుస్థాపన శిలఫలకాన్ని ఆవిష్కరించారు. తిరుపతి సిజిఎస్టీ కమిషనరేట్ వైజాగ్ జోనల్ చీఫ్ కమిసనరేట్ పరిధిలో ఉందని తెలిపారు. వైజాగ్ జోనల్ ఛీఫ్ కమిషనర్, జీఎస్టీ వసూళ్లే కాకుండా కస్టమ్స్ సెంట్రల్ ఎక్సైజ్ కార్యక్రమాలను పర్యవేక్షిస్తారని తెలిపారు. రాష్ట్రంలో 975 కిలోమీటర్ల తీరసాగరం ఉందని, బంగారం, మాదకద్రవ్యాల స్మగ్లింగ్ వంటి నియంత్రణ వంటివి చేపట్టి, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడేవారికి శిక్షలు పడేలా చర్యలు చేపడుతున్నారని తెలిపారు. తిరుపతి సిజి జీఎస్టీ కమిషనరేట్ పరిధిలో తిరుపతి, చిత్తూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య జిల్లాలు ఉన్నాయని, ఇందులో ఎక్కువశాతం మౌళిక సదుపాయాల పరిశ్రమలు, వివిధ పరిశ్రమల ద్వారా జీఎస్టీ వసూళ్లలో గణనీయమైన పురోగతి ఉందని, తిరుపతి కమిషనరేట్ పనితీరును అభినందించారు. దీని పరిధిలో సుమారు 57,173 జీఎస్టి టాక్స్ కలెక్షన్‌లలో రూ.8264 కోట్లుగా ఉందని, ఈ ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్ నాటికి రూ.5019 కోట్లు వసూలు చేసారని, గత సంవత్సరాలను పరిశీలిస్తే ఇది మూడు వందలశాతంగా వృద్ధి ఉందని తెలిపారు. దీనికి ప్రధానంగా ఇక్కడ ఉన్న ఫ్యాసింజర్ వాహనాల తయారీ పరిశ్రమలు, ఆటోమెటిక్ బ్యాటరీ పరిశ్రమలు, సిమెంట్ పరిశ్రమలు ప్రధానంగా కంట్రీబ్యూట్ చేస్తున్నాయని తెలిపారు. శ్రీసిటీ పరిశ్రమల యొక్క కంట్రీబ్యూషన్ కూడా ఒక ముఖ్య కారణమని పేర్కొన్నారు. ఈ నూతన భవనం నిర్మితమైతే ఏడాదికి 63 లక్షల రుపాయాల ఆదా అవుతుందన్నారు. మంచి నిర్మాణ వసతులతో సకాలంలో 16 నెలల్లో సిపిడబ్ల్యుడి భవన నిర్మాణ ఏజన్సీ అధికారులు పూర్తి చేసి అప్పగించాలన్నారు. కేంద్ర జీఎస్టీ కౌన్సిల్ ఫైలట్ ప్రాజెక్టు కింద ఆంధ్రప్రదేశ్‌కు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కింద ఆథార్ అథెంటికేషన్ ద్వారా జీఎస్టీ రిజిస్ట్రేషన్ ఇన్సెంటీవ్‌గా చేసుకునే వీలుగా ఒక ఫైలట్ ప్రాజెక్టు కేంద్రం నుండి మంజూరైందని, దీనికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సిటిజన్ సర్వీసు సెంటర్ల ఏర్పాటు ఉన్నచో అక్కడ ఎమ్మెస్ఎంఇ చిన్నచిన్న బిజినెస్ చేసుకొంటున్న వాళ్ళు డాక్యుమెంట్స్ సక్రమంగా ఉంటే ఇన్సెంటీవ్‌గా 15 నిమిషాలలో రిజిస్ట్రేషన్ చేసి, సర్టిఫికేట్ అందజేయడం జరుగుతుందని తెలిపారు. డాక్యుమెంట్స్‌లో పొరపాటు ఉంటే మళ్లీ సమర్పించాలని, ఏదైనా తనిఖీ చేయాల్సిన అవసరం వచ్చినప్పుడు, అధికారులే స్వయంగా తనిఖీ చేస్తారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరితగతిన ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా ఆథార్ బేస్ట్ అథెంటికేషన్ సిటిజన్ సర్వీస్ సెంటర్లు ఏర్పాటు చేయాలని కోరారు. కేంద్ర రెవెన్యూ సెక్రటరీ సంజయ్ మల్హోత్రా శుభాకాంక్షలు తెలిపారు.

సిబిఐసి చైర్మెన్ సంజయ్‌కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ సిబిఐసి ఎంతో అంకిత భావంతో పని చేస్తూ కేంద్ర ప్రభు త్వానికి మంచి రాబడి ఫలితాలు సాధిస్తుందని తెలిపారు. గత ఐదు సంవత్సరాలు పరిశీలిస్తే 54 నూతన భవనాల ప్రతిపాదనలకు 2200 కోట్లు మంజూరు అయిందని, 9 ప్రతిపాదనలకు స్టాఫ్ క్వార్టర్స్, వాటి నవీకరణకు చెందినవని రూ.640 కోట్లు మంజూరు జరిగిందని, వివిధ దశలలో పురోగతిలో ఉన్నా యని తెలిపారు.

# ప్రతి ఇంటికీ కేంద్ర ప్రభుత్వ పథకాలు

## - రానున్న ఎన్నికలకు మరింత సమాయత్తం - పార్టీ శ్రేణులకు బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి దిశానిర్దేశం



బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, పార్టీ నేతలను గజమాలతో సత్కరించిన పార్టీశ్రేణులు

**అమరావతి, నవంబర్ 16, ప్రభాతవార్త ప్రతినిధి:** రానున్న ఎన్నికల సమయానికి భారతీయ జనతా పార్టీ నాయకులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి పిలుపునిచ్చారు.. భాజపా సంస్థాగతంగా ఏవైతే చేయాల్సిన కార్యక్రమాలు ఉన్నాయో వాటిని బూత్ స్థాయిలోప్రతి ఇంటికీ కార్యక్రమం ద్వారా తీసుకెళ్లాలని ఆమె సూచించారు.. మన్‌కీ బాత్ సమయంలో ప్రధాని మోడీ చెబుతున్నఅంశాలపై పూర్తిస్థాయిలో అందరికీ వివరించాలన్నారు. గురువారం గుంటూరు అమరావతి రోడ్‌లోని బండ్లమూడి గార్డెన్స్‌లో పార్టీ జిల్లా అధ్యక్షుడు నవమా నరేంద్రకుమార్ ఆధ్యక్షతన జరిగిన శక్తికేంద్ర ప్రముఖులు, పోలింగ్ బూత్ అధ్యక్షుల సమావేశం జరిగింది. ఈసందర్భంగా రాష్రన భాజపా అధ్యక్షురాలు పురందేశ్వరి హాజరై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. స్థానిక అంశాలను అదేవిధంగా సమస్యలను దేశ అంశాలను అన్ని కూలంకుషంగా చర్చించి, ప్రతి ఒక్కరూ పార్టీ సంస్థాగత బలోపేతానికి కృషిచేయాలని సూచించారు.. పార్టీలో9 సంవత్సరాలుగా ఏర్పాటుచేసిన అనేక పథకాల గురించి ప్రతి ఇంటికీ తెలియజేయటం వారింట్లో లబ్దిదారులను గుర్తించి ఆ లబ్ది చేకూరేందుకు కావాల్సిన సహాయ సహాకరాలు అందించేందుకు ప్రతిఒక్కరూకృషి చేయాలని పిలుపునిచ్చారు. బూత్‌స్థాయిలో కార్యకర్తలను నియమించుకున్నట్లయితే వారు ప్రతి ఒక్క బూత్ మస్యలను , ఓటర్ల కేంద్ర ప్రభుత్వ లబ్దిదారులుగా చేయటానికి కేంద్ర ఇస్తున్న అన్నిపతకాలు కులాలకు, మతాలకు, ప్రాంతాలకు అతీతంగా దేశవ్యాప్తంగా చేస్తున్న సంఒఏమం సబ్‌కా వికాస్ అనే లక్ష్యంతో సాగుతోందని, దాన్ని సబ్‌కా ప్రయాస్ మన అందరి వినియాగం, వినియోగించుకునే లబ్దిదారులకు తెలియ జేయటానికి ప్రతిఒక్కరూ తమ వంతు బాధ్యతగా పనిచేయాలన్నారు. అయిదు సంవత్సరాలు కూడ సంక్షేమ పథకాల ఫలాలను ఇంటింటికీ చేర్చటంలో పార్టీశ్రేణులు కష్టపడాలని అన్నారు.

# రాష్ట్రంలో రైల్వే కారిడార్ పనులు-పలు రైళ్ల రద్దు

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 16 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు, విజయవాడ, డివిజన్‌ల పరిధిల్లో జరుగుతున్న రోలింగ్ కారిడార్ బ్లాక్ సాంకేతిక పనుల కారణంగా ఈ నెల 20 నుంచి 26బ వరకు వారం రోజులపాటు రైళ్ల రాకపోకల నిర్వాహణకు అంతరాయం ఏర్పడింది. బిట్రగుంట-చెన్నై-బిట్రగుంటల మధ్య తిరిగే నెంబర్ 17237/38 ఎక్స్‌ప్రెస్‌లను ఈ నెల 20 నుంచి 24 వరకు రద్దు చేశారు. అలాగే తిరుపతి-కాట్పాడి-తిరుపతి మధ్య తిరిగే నెంబర్07659/07582 ప్రత్యేక మెమో ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈ నెల 20 నుంచి 26 వరకు, కాట్పాడి-జోలార్‌పేట-కాట్పాడిల మధ్య తిరిగే నెంబర్ 06417/18 ప్రత్యేక మెమో ఎక్స్‌ప్రెస్ రైళ్లను, ఆరోగ్యం-కడప-ఆర్కోణంల మధ్య తిరిగే నెంబర్ 06401/02 ప్రత్యేక మెమో ఎ క్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 20 నుంచి 26 వరకు రద్దు చేశారు. విల్లుపురం-తిరుపతి-విల్లుపురంల మధ్య తిరిగే నెంబర్ 17854/53 ఎక్స్‌ప్రెస్ రైళ్లను కాట్పాడి-తిరుపతి-కాట్పాడిల మధ్య పాక్షికంగా రద్దు చేశామన్నారు.

# దుర్గమ్మ ఆలయాన్ని సందర్శించాలని చినజీయర్ స్వామికి ఆహ్వానం



హైకోర్టు న్యాయమూర్తికి అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 16, ప్రభాతువార్త' :** బెజవాడ దుర్గమ్మ ఆలయాన్ని సందర్శించాలని సీతానగరంలోని శ్రీశ్రీశ్రీ త్రిదండి చినజీయర్ స్వామివారికి గురువారం ఆలయ ఇఓ కెఎస్ రామారావు ఆహ్వానించారు. ఆలయంలో జరుగుతున్న ధర్మపథం, హిందూధర్మ ప్రచారం, దేవాలయ అభివృద్ధి పనులు శ్రీ సా ్వమీజికి తెలిపారు. శ్రీ స్వామివారిని మర్యాద పూర్వకంగా కలుసుకుని శ్రీ అమ్మవారి ప్రసాదములు, పండ్లు అందజేశారు.

**- దుర్గమ్మ సేవలో హైకోర్టు న్యాయమూర్తి:** రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పిఎస్ దినేష్ కుమార్ గురువారం దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ అమ్మవారి దర్శనం చేసుకున్న అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం పలుకగా, దేవ దాయ శాఖ సలహాదారు జ్వాలాపురం శ్రీకాంత్, ఇఓలు శ్రీ అమ్మవారి ప్రసాదములు, శేష వస్త్రములు, శ్రీ అమ్మవారి చిత్రపటమును అందజేశారు.

**- వేదోక్తంగా సహస్ర లింగార్చన:** దుర్గమ్మ ఆలయంలో కార్తీకమాసం సందర్భంగా నిర్వహించే సహస్ర లింగార్చనను వేదోక్తంగా గురువారం నిర్వహించారు. వేదపండితులు నమకం, చమకం, రుద్రం, శ్రీసూక్తం, పుష్పసూక్తం పఠిస్తూ ఉదయం 9 గంటల నుండి నిర్వహించారు. . ఈ సహస్ర లింగార్చన ఆర్జిత సేవా టికెట్టు రు.500 లు, నెలకు రు.5,116ల టికెట్టు, అలాగే ఊంజల్ సేవకు రు.50ల టికెట్టు చెల్లించి భక్తులు పాల్గొనవచ్చు. సాయం సంధ్యాకాలంలో శ్రీ స్వామి అమ్మవార్లకు పల్లకీ సేవ నిర్వహించారు. అలాగే సాయం సంధ్యాకాలంలో సహస్ర దీపాలంకార సేవను నిర్వహించారు. సహస్ర దీపకాంతులతో శోభిల్లుతూ శ్రీ స్వామి అమ్మవార్లు భక్తులను అనుగ్రహించారు.

**- అలరించిన నృత్య నీరాజనం:** దుర్గమ్మ ఆలయంలో గురువారం జరిగిన నృత్య నీరాజనం భక్తులను అలరించింది. కొండలలో నెలకొన్న, ఇరుముడి కట్టు, అన్నిమంత్రములు, దేవదేవం, అదివో అల్లదివో, తిరువీధుల, ఒక్కడే ఏకాంగ వీరుడు అంటూ సాగిన నృత్యసౌరభం ఆధ్యాత్మికనందంతో మురిపించింది.

శ్రీ నటరాజ నృత్యాలయం ఆధ్వర్యంలో రోజా, భార్గవి, భావ్య, సింధు,

లావన్య, జ్ఞానేశ్వరి, దీక్ష, అమృత లు లు తమ నృత్యకౌశలాన్ని ప్రదర్శించి వీక్షకులను అలరించారు.

# వాయుగుండం ప్రభావంతో రాష్ట్రంలో రెండు రోజుల పాటు వర్షాలు

**విజయవాడ.నవంబరు16,ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళా ఖాతంలో వాయుగుండం ప్రభావంతో ఏపీలో రాయలసీమ,కోస్తాంధ్రలో రెండు రోజుల పాటు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని విజయవాడ(అమరావతి) వాతావరణ కేంద్రం తెలిపింది.బంగాళా ఖాతంలో ఏర్పడిన వాయుగుండం తీవ్ర వాయుగుండంగా మారింది.పశ్చిమ మధ్య బంగాళా ఖాతంలో ఈ తీవ్రవాయుగుండం కొనసాగుతుంది.విశాఖకు 380 కిలోమీటర్లు,,పారాదీప్‌కు 480 కిలోమీటర్లు, పశ్చిమ బెంగాల్ దీఘాకు దక్షిణంగా 630కిలో మీటర్లు,కెపురాకు 780కిలో మీటర్లు దూరంలో వాయుగుండం కేంద్రీకృతమై ఉంది.గడిచిన 8గంటల్లో 13కిలో మీటర్లు వేగంతో తీవ్రవాయుగుండం పయనిస్తోందని వాతావరణ శాఖ వివరించింది.ఇది శుక్రవారానికి తీవ్ర వాయుగుండంగా పశ్చిమ బెంగాల్ తీరం మోన్గ్లా ఖేపురా మధ్య తీరం దాటే అవకాశం ఉంది.ఈ ప్రభావంతో ఏపీలో పలు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు,ఉరుములతో కూడిన జల్లులు కురుస్తాయి. రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయన్నారు.

# ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు హైకోర్టులో ఊరట

## తదుపరి ఉత్తర్వుల వరకు అరెస్టు చేయొద్దని ఆదేశం

**హైదరాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త:** బహుజన సమాజ్ పార్టీ(బీఎస్‌పీ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు హైకోర్టులో ఊరట లభించింది. ప్రవీణ్ కుమార్‌ను అరెస్టు చేయవద్దంటూ హైకోర్టు ఆదేశించింది. సిర్పూర్‌లో ఎన్నికల ప్రచారం సందర్భంగా బీఆర్‌ఎస్, బీఎస్‌పీ కార్యకర్తల మధ్య జరిగిన గొడవలో కొంత మందిపై ప్రవీణ్ కుమార్‌తో పాటు అతని తనయుడు దాడి చేశారని వారి నుంచి డబ్బులు కూడా తీసుకున్నారని ప్రవీణ్ కుమార్‌పై కేసు నమోదైంది. ప్రవీణ్ కుమార్ హైకోర్టులో క్వాష్ పిటిషన్‌ను దాఖలు చేశారు.

## బిజెపి నేత విక్రంగౌడ్‌తో పార్టీ అభ్యర్థి రాజాసింగ్ భేటీ

**హైదరాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త:** బిజెపి గోషామహల్ ఎమ్మెల్యే అభ్యర్థి రాజాసింగ్, ఆ పార్టీకి చెందిన విక్రంగౌడ్ నివాసానికి వెళ్లారు. గురువారం ఎంజె మార్కెట్‌లోకి విక్రంగౌడ్ నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా తనకు మద్దతు ఇవ్వాలంటూ రాజాసింగ్ కోరారు. 45 నిమిషాలపాటు ఇద్దరు నేతలు పలు అంశాలపై చర్చించారు. రాజాసింగ్ గెలుపుకు కృషి చేస్తానన్నారు.

# 'జగనన్న కాలనీ'ల పేరుతో నయవంచన

## - భూసేకరణ ముసుగులో పెద్దఎత్తున అవినీతి - వాటాల పంపకం గొడవలతో వెలుగుచూస్తున్న అవినీతి లెక్కలు - మీడియా సమావేశంలో జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్



అమరావతి, నవంబర్ 16,ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో జగనన్నకాలనీల నిర్మాణం పేరుతో వైకాపా ప్రభుత్వం పేదలను వంచిస్తోందని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ విమర్శించారు.. ఈ కాలనీలకు భూసేకరణ పేరుతో అవినీతికి పాల్పడుతున్నారని ఆయన ధ్వజమెత్తారు.' వైకాపా సర్కార్ రోజుకో అవినీతి' కార్యక్రమంలో భాగంగా గురువారం ఆయన గృహనిర్మాణ శాఖలో అవినీతి జరిగిందని పేర్కొంటూ సంబంధిత ఆధారాలు ఉన్నాయంటూ మీడియా సమావేశంలోమాట్లాడారు. జగనన్న కాలనీల ద్వారా లబ్ది పొందింది జగన్, వైకాపా ప్రజాప్రతినిధులు మాత్రమే అన్నారు.. భూసేకరణ పేరుతో రూ.35,141 కోట్ల అవినీతికి పాల్పడ్డారని అన్నారు. సిఎం శాసన సభలో చెప్పిన లెక్కలకు , ప్రభుత్వ ప్రకటనలకు పొంతన లేదని నాదెండ్ల దుయ్యబట్టారు. వైకాపా నాయకులమధ్య వాటాల పంపకంలో గొడవలు రావటంతో అవినీతి లెక్కలు బయటకు వస్తున్నాయని అన్నారు. గుంటూరు జిల్లాలో భయంకరంగా అవినీతి చేశారని, వైకాపా ప్రజాప్రతినిధులు, ఆపార్టీ నాయకులు, అధికారులు, చివరకు కలెక్టర్, అవినీతికి పాల్పడ్డ ఎవరినీ వదిలేదిలేదన్నారు.. గుంటూరు జిల్లాకు చెందిన ఒక ఎమ్మెల్యే ఈ భూసేకరణపై విజిలెన్స్ విచారణకు డిమాండ్ చేస్తున్నామన్నారు.. బురదల్లో, కొండల్లో ,ఊరుచివర, శ్మశానాల దగ్గర భూములు ఇచ్చారని, అక్కడ కాలనీలు నిర్మిస్తామంటే ప్రజలు ఆందోళన చెందారన్నారు. అందుకే 95 వేల మంది లబ్దిదారులు తమకు ఇళ్లపట్టాలు వద్దన్నారని మనోహర్ వెల్లడించారు. భూసేకరణ తీరుపై విచారణ జరిపించాలని, ఎక్కడికైనా వెళ్లి పరిశీలిద్దామని, ఎవరి వద్ద నుంచి భూమి సేకరించారు, అందుకు చెల్లించిన మొత్తాలను పరిశీలిద్దమని అన్నారు. భూసేకరణ ప్రకటన ముందు రోజుభూమి కొంటారని, ప్రకటన వచ్చాన ఆ భూమి తీసుకుంటారని అన్నారు. తీసుకున్న మర్నాడే పేమెంట్ చేసేస్తారని, అసలు భూసేకరణ ఎంత పకడ్బందీగా చేయాల్సి ఉందన్నారు. అలాంటిదేమీ లేకుండా హడావుడిగా కానిచ్చేశారన్నారు. ఇళ్ల నిర్మాణంపై వైకాపా ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన నాలుగేళ్లలోగృహనిర్మాణానికి ఇచ్చిన బడ్జెట్ రూ.16,815 కోట్లు అని చేసి, వ్యయం రూ.8,250 కోట్లు మాత్రమే అన్నారు. అంటే పేదల గృహనిర్మాణానికి ఇచ్చిన బడ్జెట్‌లో 50శాతం మాత్రమే ఖర్చుచేశారని మనోహర్ వెల్లడించారు. సమావేశం జనసేన పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ రిజర్వేషన్ ఉద్యమాన్ని బిజెపికి తాకట్టు పెట్టొద్దు

## ఎంఆర్‌పిఎస్ ఫౌండర్ ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ

**హైదరాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త:** గత 30 యేళ్లుగా ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో జరగుతున్న వర్గీకరణ పోరాటం అనేకమంది యువకుల ప్రాణ త్యాగాలు సైతం జరిగినప్పటికీ నాయత్వ అనాలోచన విధానంతో వర్గీకర ణకు దూరమైందని ఎంఆర్‌పిఎస్ ఫౌండర్ ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ అన్నారు. ఈ మేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వ హించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వస్తే వంద రోజుల్లో వర్గీకరణ చేస్తామని చెప్పిన బిజెపి అధికారంలోకి వచ్చి పదేళ్లు అవు తున్నా ఇప్పటివరకు పార్లమెంట్‌లో వర్గీకరణ అంశాన్ని ప్రస్తావించలేదన్నారు. కానీ తెలంగాణ ఎన్నికల సమయంలో మాదిగల సభకు వచ్చి వర్గీకరణ కోసం ఒక కమిటీని నియమిస్తామని చెప్పడం అంటే వర్గీకరణ అంశంపై బిజెపి చిత్తశుద్ధి ఏపాటిదో మరోసారి బయట పడిందన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉషా మెహారా కమిషన్ వేసి వర్గీకరణ అవ సరం అన్న అంశాన్ని పార్లమెంట్‌కు సమర్పించిందని, కానీ మోడీ మళ్లీ కమిటీ ఏర్పాటు చేస్తామ నడం ఆంతర్యమేమిటని ప్రశ్నించారు.

# చేసింది ఏమీలేదు.. అంతా సున్నా!

## మూవీ అసోసియేషన్ ప్రెసిడెంట్‌పై ప్రకాష్‌రాజ్ సీరియస్

**హైదరాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త:** మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్‌కు (మా) ప్రెసిడెంట్‌గా మంచు విష్ణువర్ధన్ బాధ్యతలు చేపట్టి రెండేళ్లు అవుతున్నా చేసింది ఏమీ లేదని సీనియర్ విలక్షణ నటుడు ప్రకాష్‌రాజ్ వ్యాఖ్యానించారు. విష్ణు పనితీరు సున్నా అని విమర్శించారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ మంచు విష్ణు మూవీ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా ఇప్పటివరకూ ఒక్క జనరల్ బాడీ మీటింగ్ కూడా నిర్వహించలేదని ఆరోపించారు. ప్రధాన హామీ అయిన మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్‌కు భవనాన్ని నిర్మాణం కూడా పూర్తి కాలేదన్నారు. ఆయన్ను ప్రెసిడెంట్‌గా ఎన్నుకున్న సభ్యులు ఇప్పుడు ఆలోచించాల్సి ఉందని చెప్పారు. కాగా వ్యాఖ్యలు చిత్ర పరిశ్రమలో హాట్‌టాపిక్‌గా మారాయి.

# నిబంధనలను ఉల్లంఘించిన 13 రియల్ ఎస్టేట్ సంస్థలకు షోకాజ్ నోటీసులు

## ● రేరా చైర్మన్ ఎస్.సత్యనారాయణ

**హైదరాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త:** నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన 13 రియల్ ఎస్టేట్ సంస్థలకు షోకాజ్ నోటీసులు జారీచేసినట్లు తెలంగాణ రాష్ట్ర రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ(రేరా) చైర్మన్ డా.ఎన్.సత్య నారాయణ తెలిపారు. ఈ మేరకు ఒక ప్రకటన జారీచేశారు. నీమ్స్ బోరా గ్రూప్, ఎక్స్‌లెన్స్ ప్రాపర్టీస్, ప్రెస్టీజ్ గ్రూప్ ప్రాజెక్టు, సనాలీ గ్రూప్, అర్బన్ యార్డ్స్, హ్యాపి డ్రీమ్స్, విరతా డెవలపర్స్, రివెండల్ ఫామ్స్, కావూరి హిల్స్, సెవెన్ హిల్స్, బుల్‌డాక్స్, సుముధుర ఇన్‌ఫ్రా ప్రాజెక్టు సంస్థలకు నోటీ జారీ చేసినట్లు తెలిపారు. రేరా రిజిస్ట్రేషన్ లేకుండా మార్కెటింగ్ చేస్తున్నట్లు గుర్తించి నోటీసులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. రేరా అనుమతి ఉన్నప్పటికీ ఆ నెంబరు లేకుండా ప్రకటన జారీ చేస్తున్న జేబీస్ నేచర్ వ్యాలీ, జెబి ఇన్‌ఫ్రా సంస్థలకు నోటీసులు జారీ చేసారు.

# ఎఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్ష, కౌన్సిల్ పదవులకు కె.రాజిరెడ్డి రాజీనామా

**హైదరాబాద్ (చిక్కడపల్లి), నవంబరు 16, ప్రభాతవార్త:** ఎఐటియుసి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్ష, కౌన్సిల్ పదవులకు కె.రాజిరెడ్డి రాజీనామా చేశారు. నాలుగేళ్ల నుంచి ప్రభుత్వం ఆర్టీసిలో యూనియన్‌లను అనుమ తించక పోవడం వల్ల కార్మికులపైన పనిభారాలు పెంచడం, వేధించడం అక్రమ ట్రాన్స్‌ఫర్, అక్రమ సస్పెన్షన్‌లు, రెండు వేతన సవరణలు చేయక పోవడం దారుణమని అన్నారు. 10 సంవత్సరాల క్రితం వేతనాలతో పనిచేస్తున్న యాజమాన్యం, ఆర్టీసి కార్మికుల సమస్యల పరిష్కారానికి పోరాటం చేయాలని ఎఐటియుసి రెండు సార్లు నిర్ణయించడం జరిగిందని, ఒకసారి కార్మిక శాఖ కమిషనర్ కార్యాలయం వద్ద మరొకసారి ఇందిరా పార్కు వద్ద చేయాలని నిర్ణయించామని, కాని పోరాట కార్యక్రమాలు చేయలేదన్నారు. ఈ నియంతృత్వ ప్రభుత్వంలో అప్రమజాస్వామ్య ప్రభుత్వంలో ట్రేడ్ యూనియన్‌లు లేకుండా చేసిన ఈ ప్రభుత్వ వైఖరికి నిరసనగా నిరసన తెలపాలని, కెసిఆర్, బిఆర్‌ఎస్ పార్టీని ఓడించాలని మెసేజ్ ఇవ్వడానికి ఎల్‌బి.నగర్ నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేశానన్నారు.

